స్ఫూర్తిప్రదాత అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం ఆదర్శప్రాయమని నేటితరం యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల పరిధిలోని అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

– బంజారాహిల్స్, శ్రీనగర్‌కాలనీ


సైఫాబాద్ సైన్స్ కాలేజీలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్...


ఖైరతాబాద్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయారెడ్డి...


ఫిలింనగర్‌లో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్


వెంకటేశ్వరకాలనీ కార్పొరేటర్ కవితారెడ్డి


రహమత్‌నగర్‌లో అజహరుద్దీన్, సీఎన్‌రెడ్డి, భవానీశంకర్...


లిబర్టీ వద్ద ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్


అంబేడ్కర్ వర్సిటీలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, ఉద్యోగులు


మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ


అంబేడ్కర్‌నగర్‌లో మాదిగ హక్కుల దండోరా నేతలు

వైభవంగా సీతారాముల కల్యాణం



వెంకటేశ్వరకాలనీ: బంజారాహిల్స్ రోడ్ నెం. 14లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న వేడుకల్లో భాగంగా బుధవారం ఉదయం స్వామివారికి 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అలంకరణ, హోమం అనంతరం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి సీతారాముల కల్యాణాన్ని తిలకించి పులకించిపోయారు. అనంతరం సుందరకాండ పారాయణం, హోమం, పుష్పయాగం కనుల పండువగా జరిగాయి.

శ్రీవారి ఆలయ హుండీ ఆదాయం రూ. 7,11,153


లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఆలయ ఈవో లావణ్య

వెంకటేశ్వరకాలనీ: శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం చేపట్టారు. ఆలయ ఈవో ఎస్. లావణ్య, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ మోహన్‌రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యుడు నవీన్ కుమార్ పటేల్ లెక్కింపు పరిశీలించారు. ఈ సందర్భంగా హుండీ ఆదాయం రూ. 7,11,153 లక్షలు వచ్చినట్లు ఈవో లావణ్య తెలిపారు. హుండీ లెక్కింపు ఆఖరిసారిగా గత సెప్టెంబర్ 12న చేపట్టామన్నారు. వెంకటేశ్వర స్వామి దేవస్థానంతో పాటు శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి, ఇతర ఉప ఆలయాలకు సంబంధించి హుండీలు లెక్కించామని ఆమె వివరించారు.

సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం

రహమత్‌నగర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పిలుపు నిచ్చారు. రహమత్‌నగర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గురువారం ఎల్‌బీ స్టేడియంలో జరిగే కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి దాదాపు ఐదు వేల మంది నాయకులు తరలి వెళ్లేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నవీన్‌యాదవ్, నగర కాంగ్రెస్ కార్యదర్శి భవానీశంకర్‌లు సమష్టిగా తరలించే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రహమత్‌నగర్ నుంచి ర్యాలీగా వెళ్తామని సీఎన్ రెడ్డి వెల్లడించారు.

శ్రీనగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు



బంజారాహిల్స్: శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారిలోని ఎస్ఆర్ క్లబ్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. సుదర్శన్‌రెడ్డి జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ ధోత్రే, సర్కిల్–18 డీఎంసీ ప్రశాంతికి ఫిర్యాదు చేశారు. జీహెచ్ఎంసీ అనుమతులకు విరుద్ధంగా ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే తాము ఈవీడీఎం డైరెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. నోటీసులు కూడా జారీ చేశారన్నారు. జీహెచ్ఎంసీ సర్కిల్–18 టౌన్‌ప్లానింగ్ అధికారులు ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. 15 రోజుల క్రితం తాము ఎస్ఆర్ క్లబ్ అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేయగా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.

బీసీ ఉద్యోగులకు శుభపరిణామం

పంజగుట్ట: తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్ గౌడ్ ఆయకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి రావడం తెలంగాణ బీసీ ఉద్యోగులకు శుభపరిణామమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు స్నేహపూర్వకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు పడ్డబాధలు వర్ణనాతీతమని అలాంటి నిరంకుశ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య కాంగ్రెస్ ప్రభుత్వం రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులందరూ సంతోషంగా ఉంటారని ఆశాభావంవ్యక్తం చేశారు. ఉద్యోగులకు బకాయిపడ్డ డీఏలు, పీఆర్‌సీని కొత్త ప్రభుత్వం వెంటనే విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు కల్పించి క్రీమీలేయర్ పరిమితిని పెంచాలని వారు కోరారు. సమావేశంలో సంఘం మహిళా అధ్యక్షురాలు రమ, ఉపాధ్యక్షులు సాయికిరణ్ గౌడ్, వంశీధర్, చక్రధర్, శమీమ్, రామరాజు పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు 'అడ్వాన్స్ ఎక్సెల్'పై అవగాహన అవసరం

కాచిగూడ: ఎంబీఏ విద్యార్థులు అడ్వాన్స్ ఎక్సెల్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అవంతి పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ అప్పారావు అన్నారు. బుధవారం అడ్వాన్స్ ఎక్సెల్‌పై కళాశాలలో ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు మంచిగా చదువుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్‌దాస్ మాట్లాడుతూ... కార్పొరేట్ కంపెనీలు, వందలాది మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగాల కోసం కళాశాలలో నిర్వహిస్తున్న సెమినార్‌లలో పాల్గొని సబ్జెక్టులను నేర్చుకొని మంచి కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమయాన్ని వినియోగించుకుని ప్రతిభావంతులు కావాలని అన్నారు. విద్యార్థుల్లో సృజనను వెలికి తీయడానికి ఇటువంటి సెమినార్‌లు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ తబస్సుమ్, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ


రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న రోహిణ్‌రెడ్డి


శుభాకాంక్షలు చెబుతున్న కేశం నాగరాజుగౌడ్..

బంజారాహిల్స్: తెలంగాణ ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్‌రెడ్డికి ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లా హోటల్‌లో రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించిన అనంతరం రోహిణ్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడే లక్ష్యంగా అవినీతిని అంతమొందించి సమర్థవంతమైన పాలనను అందించే దిశలో రేవంత్‌రెడ్డి కృషి చేస్తారని పేర్కొన్నారు. రేవంత్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గేలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా కుటుంబ పాలనను నిరంకుశ పాలనను అంతమొందించడమే లక్ష్యంగా చేసుకొని రేవంత్‌రెడ్డి పాదయాత్రతో పాటు ఎన్నికల్లో ముమ్మర ప్రచారం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాలను సంతృప్తిపరిచే రీతిలో ఆయన పాలన ఉంటుందన్నారు.

లిబర్టీ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపికైన రేవంత్‌రెడ్డిని టీపీసీసీ అనుభవం అనుబంధ విభాగం కల్లుగీత సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్ అభినందించారు.

కాంగ్రెస్ పాలనలోనే ఉద్యోగులకు న్యాయం

కాచిగూడ: కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు సరైన న్యాయం జరుగుతుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, 3194 ఐపీఎం బ్రాంచి అధ్యక్షుడు రాసూరి జ్ఞానేశ్వర్ అన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయనుండటంతో ఐపీఎం ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం బుధవారం నారాయణగూడలోని ఐపీఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీలను కలిసి స్వీట్స్ పంచారు. అనంతరం ఐపీఎం ప్రాంగణంలో టపాసులను పేల్చారు. ఐఎన్‌టీయూసీ ఐపీఎం నేతలు ఎం.రాజు, బంగ్లా సుశీల్ కుమార్, పి.సుధాకర్, ఆర్.నరేష్, టి.వెంకటేశ్వర్ రావు, సి.హెచ్.కృష్ణ మూర్తి, ఎం.డి.జైనుల్లాబుద్దీన్, ఎ.నర్సింహా, డి.మురళీదర్ రావు, పి.లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అగ్రనేతలకు కృతజ్ఞతలు

నల్లకుంట: టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నల్లకుంట కూరగాయల మార్కెట్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతలు ఎస్.హరినాథ్‌రెడ్డి, చింతల ధనార్జున్ రెడ్డిలతో కలిసి సుభాష్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డిని తెలంగాణ ముఖ్య మంత్రిగా ప్రకటించినందుకు తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, మాణిక్ రావు ఠాక్రే, కర్ణాటక ఉప ముఖ్య మంత్రి డి.కె. శివకుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో తెలంగాణ గంగపుత్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.రాజేష్, కాంగ్రెస్ నాయకులు సి.హెచ్.మురళీకృష్ణ, యాదగిరి (గిరి), కె.ప్రభుదాస్, మధుసూదన్, పెంటం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ



అడ్డగుట్ట: మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని యాక్షన్ ఎయిడ్ సంస్థ ప్రతినిధులు డిమాండ్ చేశారు. మహిళలు, యువతులపై జరుగుతున్న అత్యాచారాలపై బుధవారం అడ్డగుట్ట, తుకారాంగేట్ ప్రాంతాల్లో యాక్షన్ ఎయిడ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలకు సేఫ్ అండ్ అన్‌సేఫ్ టచ్ అంశాలపై తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే అవగాహన కల్పించాలని సూచించారు. విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు 1098, 181 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

'ఇకపై సమర్థవంతమైన ప్రజాపాలన'


బండి సదానంద్‌గౌడ్

బంజారాహిల్స్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేసి ప్రజాసమస్యలపై దృష్టిసారించి ప్రజల ఆదరణను చూరగొని ఎంతో కష్టపడి రేవంత్‌రెడ్డికి తెలంగాణ మూడో ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలకు తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ ప్రజావేదిక అధ్యక్షుడు బండి సదానంద్‌గౌడ్ తెలిపారు. బుధవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చింది రేవంత్‌రెడ్డి మాత్రమేనని ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు ఈ విషయాన్ని గుర్తించి ఆయనను ముఖ్యమంత్రిగా ప్రకటించడం హర్షణీయం అన్నారు. రేవంత్ నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో దూసుకెళ్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రజావేదిక కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. తాము కూడా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రచారంలో నిర్వహించామని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తాము చేసిన విజ్ఞప్తిని ప్రజలు మన్నించారన్నారు. సమర్థుడైన వ్యక్తికి రాష్ట్ర పగ్గాలు అప్పజెప్పారని అవినీతి, అక్రమాలు లేని పాలనను రేవంత్‌రెడ్డి అందిస్తారన్నారు. తెలంగాణ ప్రజావేదిక తరపున కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రచారం నిర్వహించిన ప్రతీ ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత సమర్థవంతమైన నాయకత్వాన్ని రేవంత్‌రెడ్డి రూపంలో చూడబోతున్నామన్నారు. ఇక నుంచి ప్రజాపాలన కొనసాగుతుందన్నారు.